డబుడక్కులవాడు

[కథ]

'రావు'

'డబుడక్కు, డబుడక్కు' అప్పుడే కొత్తగంట ఆగున్నట్టుంది. ఇంకా వెలుగు పూర్తిగా రాలేదు. తోటలో చెట్ల మీదా, గడ్డిమీదా మంచు మిలమిలమెరుస్తూ వుంది. ఒక శకునపక్షివాడు తెనస్థక్కా నాయిస్తూ వగ్గగా వేసిన గేలుచెలుపుతోసు కుని బంగారోపేపు రాసాగేడు.

'డబుడక్కు, డబుడక్కు'

రాత్రల్లా నిద్రలేక తెల్లవారుఝామునే కనుకట్టైన సరోజకి యీధ్వని చెవుల్లో నూరుసుపాకినట్లయి మేలుకువచ్చింది. తన నిద్రకు భంగంకలిగించిన ఆపక్షిగాడి మీద ఆమెకి విపరీతమైన కోపంవచ్చింది. ఆమె తన పదకగణితలుపలు గిభాలున తెరచుకుని డైటపడేసరికి డబుడక్కులవాడు ప్రత్యక్షమయ్యాడు.

'పోతావా, పోవా అవతలికి.' ఆమె రౌద్రమూర్తియై ఊరిమింది.

డబుడక్కులవాడు తనపని మానకుండానే 'అంభా! పల్కవే; జగదంభా! పల్కవే! శాస్త్రంపల్కవే; శకునం పల్కవే!' అంటున్నాడు శాంతంగా.

'ఛీ! అవతలికి. నిన్నెవరు రమ్మన్నారు లోపలికి; పోవేం?'

'శాస్త్రజ్ఞులకి ఆహ్వానం ఎందుకు అమ్మగారూ! మాకు అడ్డేమి లమ్మగారూ! శాంతినం దమ్మగారూ!'

'శాస్త్రజ్ఞుడు! నీశాస్త్రం గీస్త్రం అవతల తీసిపెట్టు. నీగోల యెవరికొక్కావాలి పో. ఛీ. అవతలికి.'

'తలచినవారికి తప్పక చెప్తాం. తెలవనివారికి చేస్తాం. పక్షిశాస్త్రం పొట్లుకొ దమ్మగారూ! నందిని పందిని చేస్తాం, పందిని నందినిచేస్తాం. జయంపల్కవే! అంభా! జయంపల్కవే.'

సరోజ కొంచెంస్థాయి తగ్గించి 'నీ శాస్త్రా లక్కర్లేదు. పోవేవాలు' అన్నది.

'జరిగే కార్యం చెప్తాం. మనసులో కోరిక చెప్తాం. కార్యంచెప్తే కాలురూపాయివ్వం దమ్మగారూ! కోరికచెప్తే అర్థరూపాయివ్వం దమ్మగారూ! చెప్పలేకపోతే యివ్వద్దం దమ్మగారూ!

'నువ్వేమీ చెప్పక్కర్లేదు'

యిప్పుడు సరోజస్థాయి మరీ తగ్గింది. సరోజ తన కూట నిలపెట్టుకోవడంకోసం అలాగు అన్నదే కాని వాడికి చెయ్యి చూపించి తన భవిష్యత్తు తెలుసుకోవాలనే ఆశలేకపోలేదు. ఆమెకి యిలాటివాళ్లో నమ్మకం లేకపోయినా, ఒకప్పుడు ఫలిస్తే ఫలించవచ్చు అనే ఆలోచనావుంది.

ఆమెకి యిప్పుడు అలాటి అవసరం వచ్చింది కూడాను.

అంతకు రెండురోజులముందే-వాళ్ల నాన్నగారు పాల్లమ్మతోటే, అమ్మతోటి ఆలోచించి వచ్చి ఆమెతో ఆమె వివాహం విషయం ముచ్చటించారు. దాని సారాంశమేమిటంటే సరోజ తన మేనత్త కొడుకుల్లో ఎవర్నో వకర్ని తనకు నచ్చిన వాడిని పెళ్లిచేసుకోవాలని!

సరోజ పదహారేళ్లు నిండినపడుచు. పెళ్లీడుపిల్ల. చక్కనిచుక్క. నవయౌవనం ఆమె వొంటినిపూర్తిగా ఆక్రమించు మించుకొంది. ఆమె మెట్రిక్కు ప్యాసై తోటివాళ్లలో తెలివికేటలూ, విద్యాగల దని పేరుతెచ్చుకొంది. ఇలాంటికన్య తన భవిష్యత్తు నిర్ణయించుకోడానికి అధికారం లేనిదికాదు. అంచేతే తల్లిదండ్రులు స్వయం వరణానికి కొంతమార్జిను విడిచిపెట్టారు.

కాని ఆమెకి యిది అయోమయంగా కనబడింది. ఆమె ఏమీ నిశ్చయించుకోలేక పోయింది. ఆమె ఆలోచింపసాగింది.

ముకుందరావూ? బి. ఏ. అన్నమాటేగాని ప్రసంచజ్ఞానం పూజ్యం; స్తబ్ధు! కూచున్న చోటునుంచి లేవనైనాలేదు.

బాలువిషయం చూద్దామంటే-స్వయం పానికి వొంటే, స్వధానికి ఆరెండోదన్నీ. తెలివుంటే మాత్రం ఏంలాభం! ఎన్నివందల యాత్రలయినా చేసేడుగాని ఎప్పుడయినా కాలేదు.

మరి మోహన్! అందరికాకీకాడు-తెలివి తేటలూ వున్నాయి- చదువుకుంటూనూ వున్నాడు. ఆనర్సు! కాని పెంకెఘటం! బగళ్లకి లాంగే మనిషికాడు. తీరా పెళ్లాడే సూచనయిస్తే రిక్షాజు చెయ్యొచ్చుకూడా! అలాంటివాడిని నమ్మి ఎలానిశ్చయించడం! ఇంకోటి! అతనికి యిదివరకే ఏదో నిశ్చయమైనట్టు వినికిడి! తనమీద ప్రేమవుండే వాడైతో పుల్లోవుండీకూడా తరుచు ఎందుకు కనబడడూ! అందులోనూ యిలాంటప్పుడు!

ఇలా ఆలోచనలమీద ఆలోచనలుపోయి సరోజకి రెండురోజులనించీ నిద్రాహారాలు లేవు. గతరాత్రి మరీన్నీ తెల్లవారుఝామున కొంతసేపునిద్రపట్టగా యీడబుడక్కు ధ్వని నిద్రాభంగం కలిగించింది.

* * *

'నీవానింపం దమ్మగారూ! నేతప్పక పెళ్లిపోతానండమ్మగారూ, తమ మనసులో కొట్లాడుతూవున్న సంగతి చెప్పి. అమ్మగారికి వివాహం విషయంలో ఆందోళనంగా వుందండి, యెవర్ని చేసుకుందామా అని. అంధ అలా పల్కించిందమ్మగారూ!'

సరోజముఖం కొంచెం విరసించింది. వాడు నిజమే చెప్తున్నాడు.

'పెళ్లి సంగతెత్తితే అమ్మగారికి కోపం వచ్చినట్లుందండి. ఇదివరకే పొమ్మన్నారు కూడా. నేపోతానండి!' డబుడక్కు, డబుడక్కు.

'కోపమూలేదు, తాపమూలేదు. ఐతే నువ్వు శకునం చెప్తావా?'

సరోజపూర్తిగా శాంతం వహించింది. చెయ్యిచాపమని సంజ్ఞచెయ్యగా, ఆమె కూర్చుని చెయ్యిచాచింది. వాడు ఒక చిన్న చెత్తం చేతిలోపుచ్చుకుని సరోజ అరచేతి మీద మెల్లగా గీస్తూ 'శ్రీం. శ్రీం. హ్రూం. అంభాపల్కవే, జగదంభా పల్కవే. అమ్మాయిగారికోసం మాదు మూర్తులు మూలమూలల కూర్చున్నారండి: వారిలోనే తప్ప మరెవ్వరికి అమ్మాయిగారు భార్యకాలేరండి; అంభాపల్కవే! జగదంభా పల్కవే.'

సరోజ ఆశ్చర్యపోయింది దీనికునానికి. ఆమెకి బాగా నమ్మకం కలిగింది. ఏమూర్తంటూ ప్రశ్నించే చూపులతో వాడిని చూచింది.

'హ్రూం. శ్రీం. శ్రీం. అంభపల్కునున్నాదండీ అమ్మాయిగారూ! ఆకందం, ఏకందం—తాకందం, మూకందం. ఆ. ముకుందంగారటండీ ముకందం! డబుడక్కు డబుడక్కు!'

సరోజముఖంలో నెత్తురుచుక్కలేదు. యీలా చెప్తాడని అనుకోలేదు. ఆమెకిష్టం లేని ముకుందాన్ని పెండ్లాడవలసి వస్తుందని తనలు పడ్డాది! అయినా తనభావాల్ని బయట తెలియనీయలేదు. ఒకరూపాయి తెచ్చి వాడిచేతిలో వేశింది. మోహన్ పేరు చెప్తే యెంతన్నా యిచ్చి వుండేది.

'అమ్మాయిగారు అయ్యగారితో వున్నప్పుడు శాస్త్రగాండ్లు దర్శనం చేసుకుంటారు. తెలవండి అమ్మాయిగారు! డబుడక్కు డబుడక్కు!'

డబుడక్కులవాడు ఐదారు వీధులుదాటి మరోకొంతసేపటికి ఒకబంగళా కొంపొందు ప్రవేశించాడు. ఇదినికోసమే ఎదురు చూస్తున్న మోహన్ దగ్గరగావచ్చి 'ఏం? కాయా, పండా?' అన్నాడు.

'ఏమో మీరే చెప్పండి అయ్యగారూ! మీరు చెప్పింది అక్కడ ఏకరువుపెట్టేసండి! ఆమె సంతోషంగా ఒకరూపాయి బహుమానం యిచ్చేరండి?

'ఏపేరు చెప్పేవేమిటి?'

'మీరన్న దేనండి ముకుందం!'

'ముకుందమా! ముకుందరావా! ఏంపని చేశావు? మోహన్, మోహన్ అంటూ నీతో ఎన్నిసార్లుపోరి చెప్పాను!"

'కాగితంలో మొదటవున్నదే మీపేరు అనుకుని దాన్నే బాగా జ్ఞాపకం వుంచుకున్నాను.'

'ఏమైతేనేం! పని ధ్వంసంచేశావు. నాభవిష్యత్తు సర్వనాశనమైంది. చాల్లే! మీలాంటి వేషగాండ్లనీ, మోసగాండ్లనీ నమ్మినబాబ్లు బాగా బాగుపడతారు. ఇక రయిచెయ్యి యిక్కడ్నుంచి.'

డబుడక్కులవాడు ఏమీ అనకేక సిగ్గుతో తలవంచుకుని వెనక్కి మళ్లాడు.

నిరాశాహృదయుడైన మోహన్ ఆపుకోలేడు అవమానంతీర్చుకుందామని-సరోజ మనోభావాన్ని గమనిద్దామని వాళ్ల బంగళాకు ప్రయాణమయ్యాడు, తనకి ఏమంగతీ తెలియనట్టు నటిస్తూ.

మోహన్ పెళ్లికి సరోజపరాండాలో యీజీచైరులో కూచుని ఆంధ్రపత్రిక చదువుకుంటూవుంది. ఆమె దూరాన్నుంచేమోహన్‌రాకని కనిపెట్టినా, చూడనట్టు నటించి ముఖానికి చేపకు అడ్డుచేసుకుంది.



యుద్ధానంతరం బ్రిటన్‌లో ఏర్పడు ఇండ్లకొరతను ఎదుర్కొనానికిగాను ప్రభుత్వంవారు యంత్రాలయాల్లో ఇండ్లకు ఇండ్లు తయారుచేస్తున్నారు.

మోహన్ వరాండాపైకి రాగానే ఆ వచ్చినవాణెవరో తెలిసికోగలని కనేటట్టుగా బగనాలిమాచి మళ్లీ పేపరు ముఖానికిఅడ్డం చేసుకుంది. ఆమెముఖంలో మోహన్‌కి ప్రసన్న భావం కనిపించడంలేదు.

దూరికే వచ్చి, వెనక్కిపోవడం భావ్యం కాదని, కొంచెం సకిలించి నాన్నగార్ని చూడ్డానికి వచ్చేను అన్నాడు మెల్లగా.

'అయిలే లోపలికి జెళ్లొచ్చు. నాన్నగారింలోనే వున్నారు'

ఇలా అన్నదేకాని సరోజ అతను లోపలికి వెళ్లేదాకా, తీరా చూడనేలేదు. పేపరు వారనించి తొంగిచైనా చూడలేదు.

* * *

'సరోజ యిప్పుడూ తన విషయంలో అంత సుభావంగా వుండలేదు. శకునపక్షి గాడిమాట ప్రకారం ముకుందమే తనకి భర్త కాబోతాడని నిశ్చయించుకుని అలా ప్రవర్తించి వుంటుంది. ఆదుర్మార్గుడు సర్వనాశనం చేశాడు. ఇకవాడు కనబడితే చంపి వెయ్యాలి'అని మోహన్ అనుకుంటూ వున్నాడు, తోటలోపచారు చేస్తూ.పనియానికే వచ్చాడువాడున్నూ. వాడు తన భక్కాన్నాయిస్తూ మెల్లిగా మోహనుని సమీపించాడు. మోహన్‌కి ఉలుకూ, కోపమూ ఎక్కువయినాయి.

"ఛీ! గాడిదా! మళ్లీ యేముఖంపెట్టుకుని వచ్చావు! నిన్నలేక మళ్లీ నన్నుఏడిపించడాని కొచ్చావు" అంటూ వాడి తలపాగా లాగి దూరంగా పారవేశాడు. భక్కాలాగికొని విసిరివేశాడు. గట్టిగా ఒక్క తోపు తోసి వాడిని పడదోశాడు మోహన్.

వాడికి చాలాకోపం వచ్చింది. 'చెల్లయయ్యా! మహా గొప్పవాడివి. బుసులు దేరాన్' పొరపాటు జరిగిందని నేనప్పుడే చెప్తినిగదయ్యా! శాస్త్రజ్ఞులు అబద్ధం ఆడరయ్యా! నీపేరే చెప్పితివయ్యా అని అంటే-అబద్ధంచెబితే-తీరిపోయ్యేది. నిజం చెప్తినని కదా నాపు ఈ శిక్ష! చాలు! చాలు! తరవాతి ఉపాయం తెలియని వాడవు ఆ అమ్మాయిని ఎలా దక్కించుకుంటావయ్యా! అసలు నన్నెందుకయ్యా పంపడం? పెళ్లాడదలచినవాడవు నువ్వు! అమ్మాయి కొత్తకాదు. నువ్వు పోయి నీఅభిప్రాయాన్ని ఆ అమ్మాయికే తెలుపరాదటగయ్యా! అంతధైర్యం లేనివాడవు కాబట్టే పంపి వు నన్న. పొరపాటయ్యా అని బతిమాలితే చావగొడుతున్నావు. బలే మగవాడివయ్యా! నీవల్ల నాకు లక్ష్యం అనకున్నావేమో! తీసుకో నీరూపాయి! ఒక నెప్పుడూ యీలాటిపనులు చెయ్యబోకు!' అని డబుడక్కులవాడు రూపాయి విసిరివేశాడు.

మోహన్ మారుమాటలేక అలాగే నిశ్చాంతపడి నిలిచిపోయ్యాడు.

ఈగోల ఏమిటో ఎరగని నాకరు వచ్చి డబుడక్కులవాడికి వాడివస్తువులూ, రూపాయీతీసి ఇచ్చి శాంతంగా సాగనంపేడు.

ఇదీ వొకమంచికే అయినది.

సరోజదగ్గరకు వెళ్లి నెమ్మదిగా తన అభిప్రాయాన్ని తెలియజేద్దామనే అభిప్రాయం మోహన్‌కి కలిగింది. అడిగితే ఏదోదాకటి చేస్తుంది. చెప్తే ఆమె నవలడానికిగానీ, మింగడానికిగానీ భూతం కాదు కదా! అంటూ ఆమె దగ్గరకు వెళ్లడానికి తగిన ధైర్యంతెచ్చుకున్నాడు.

మోహన్ ఆలంగళాలోకి వెళ్లేసరికి సరోజ మామూలుగా వరాండాలోని కుర్చీలో కూచుని పేపరు చదువుకుంటున్నాది. ఆమె యీమారు ముభావంగాలేదు. ముఖం కళకళ లాడుతుకూవున్నట్టు కనబడింది.

సరోజ చిరునవ్వునవ్వుతూ "నాన్నగారిని చూడడానికేకదూలు వస్తా, లోపలున్నారు." అన్నది.

'ఊహుం. ఆయనకోసం కాదు. మరి - నీతో-నీతో కొంచెం మాటాడదామనీ...' అని జంకుతూ అన్నాడు మోహన్.

సరోజ పేపరుమడిచి, కూచోమంటూ కుర్చీచూపింది.

మోహన్ సర్దుకొని కూచున్నాడు.

'నాతోనే మాటాడాలా?'

'అవును నీతోనే-ప్రత్యేకంగా-నా కోరిక వొకటుంది. నువ్వుదానికి అంగీకరిస్తావో, లేదో అనుమానంగా వుంది.'

ఇంతలో లోపట్నుంచి మేనమామ వస్తూ దూరాన్నుంచే మోహన్‌ని చూచి 'ఏం! మోహన్!' అని పలుకరిస్తూవచ్చి, అతని పక్కనున్న కుర్చీలో కూచున్నాడు.

'మోహన్ నాతో మాట్లాడ్డానికి వచ్చేడంటి, వివాహాన్ని గురించి అన్నాడు సరోజ.

'ఐతే నీ అభిప్రాయ మేమిటి?'

ఆమె అంగీకార సూచకంగా తల ఆడించింది.

అందరూ ఆనందంలో కొంచెంసేపు యిష్టాగోష్టి జరిపారు.

* * *

మరొక నెల గడిచింది.

సరోజా, మోహనులు తమబంగళా కాంపౌండులోని తోటలో విహారంచేస్తూ ఆనందంగా వున్నారు.

'ఇలా జరుగుతుందనీ, మనం యిలాకలిసి ఆనందం అనుభవిస్తామనీ, నేమ కలలో కూడా అనుకోలేదు, సరోజా! నీమనస్సు ఒక్కసారిగా మారి నావైపు వస్తుందనీ తేలవనేలేదు'

'నామనస్సు ఎప్పుడూ ఒక్కలాగేవుంది.'

'మీ నాన్నగారి అభిప్రాయం చూచాయగా తెలిసికొన్న తరవాతనే, నిన్నుకలవడానికి నేనొక తమాషా చేశాను. నువ్వు నన్నే పెళ్లాడతావని నీకు జోస్యం చెప్పవలెనని ఒక శకునపక్షిగాడిని పంపించాను. ఆగాడిద నాచేగుకు బదులుగా ముకుందంగాడి పేరు నీతో చెప్పాడుట! తర్వాతి నాకెంతో నిరాశకలిగింది?

'వాడిని నువ్వేపంపినట్టు నాకు అంటనే తెలిసింది. వాడు పోయివున్నప్పుడు వాడి నుద్దేశించి ఒక చీపురుకిందపడింది. దాన్నివాడు గమనించనేలేదు. నేపది తీసివుద్దుమా, అన్నదమ్ములు ముద్దుగా పెళ్లాడవన్నాయి. రాసిన మహానుభావులు తమలేఖన దస్తూరీనిబట్టి పోల్చాను" - -

'అమ్మ! ఎంతగట్టిదానివి!'

'దానితో నీ అభిప్రాయం బోధపడింది. మరి ఫర్వాలేదనుకుని, నువ్వుకపారి వచ్చి నా-నాభావం తెలుపక ముభావంగానూ, అలక్ష్యంగానూ ఉన్నట్టు నటించాను.'

'నువ్వు అసాధ్యురాలివేనన్నావు! ఆమట్టున నాకు ఆపక్షిగాడి మీద విపరీతమైన కోపంవచ్చి, కనబడినట్టాయినా, చావగొట్టాలని బుద్ధి పుట్టింది. తర్వాత వాడూవచ్చేడు. అన్నంతపనీచేసి, పంపాను. ఒక ఉపకారంమాత్రం చేశాడు వాడు. నన్నే తిన్నగా వెళ్లి నిన్ను కలిసికోమని ధైర్యమిచ్చే మాటలన్నాడు, ఆకోపంలో. తరవాతే తమదర్శనానికి రావడం!'

సరోజ నవ్వుతూ, 'వాడిని పంపినదీ, అలా ధైర్యం చెప్పాలని చెప్పినదీకూడా నేనే' అన్నది.

'నీఅంతే అసాధ్యురాలు ఎక్కడాలో' దంటూ మోహన్ సరోజపెంపమీద తిట్టి చేసి దగ్గరగా లాక్కున్నాడు.

'డబుడక్కు డబుడక్కు!'

వాళ్ల యెదుట యిప్పుడు శకునపక్షిగాడు ప్రత్యక్షమయ్యాడు నవ్వుతూ.

'శాస్త్రం చెప్పతాం. పక్షిశాస్త్రం చెప్పతాం. నందిని పందిని చేస్తాం. పందిని నందిని చేస్తాం. అమ్మగారూ, అయ్యగారూ చల్లగా వుండాలా! డబుడక్కు, డబుడక్కు!'

'నువ్వంతేకూ సమర్థుడవు! నందిని పందినీ చేశావు, పందిని నందినీ చేశావు' అన్నాడు మోహన్.

(ఒక యింగ్లీషురచయిత అనువదించి.)

రుమేనియా రాజధానిలో సోవియట్ టాంకులు

రుమేనియా రష్యాతో సంధిచేసుకొని జర్మనీపై యుద్ధంప్రకటించగానే సోవియట్ టాంకులు రుమేనియా ప్రధానసగరం బుకారెస్ట్‌లో విజయప్రవేశం గావించినవి.

The AIRMAN and his watch!

వైమానికుడు అతని గడియారం

వైమానికులు గడియారము మంచి చెడుగులను పరీక్షించుటలో దిట్టలు. వారికి గడియారము నిక్కచ్చిగా సైదు చూపుతూ ఎంతో నమ్మకంగా పనిచేయుగల శక్తికలిగి వుండవలెను. ముంజేతి మీద గట్టిగాబిగించుటవ వీలుగావుండి, స్పష్టంగా అంకెలు కనబడుతూ అందముగావుండే గడియారము వారికి నచ్చుతుంది. మాకు వచ్చిన సర్టిఫికెట్లవల్ల వారికి 'వెస్టువిండ్' గడియారములు యెంత నమ్మకంగా పనిచేస్తున్నదో తెలుస్తున్నది.

సిల్లెవార్ — కొత్త ఆకారం.
నికిల్‌సిల్వర్ - రేడియం డయల్ రు. 57/-

ఒరిజినల్ ఆవిసరు వ్రాస్తున్నారు:- ఇండియాలోవున్నప్పుడు నాన్నేహితులకొరకు గడియారాలు ఇంగ్లండులోనో అట్లాంటిక్‌లోనో నాకోసం మీవద్ద ఒక గడియారాన్నికొన్నాను. అదినాకుబహుమతిచేస్తున్నట్టనిపిస్తుంటానికి చాలా సంతోషిస్తున్నాను.

సకాలమున రాపండుటచే, ప్రచరించిన రకములన్నియు సప్లయిచెయ్య సాధ్యపడకపోవచ్చును. మూవద్ద సరపుండినంతవరకు ఆర్డరులను సరఫరాచేయుటకు సర్వప్రయత్నములు వినియోగించెదము. పేపరు కంట్రోలువల్ల కేబిలాగు పంపలేనందుకు చింతిల్లుచున్నాము.

వెస్టుఎండ్ వాచ్ కంపెనీ, బొంబాయి కలకత్తా.

WEST END WATCH Co
BOMBAY CALCUTTA

నాజూకుగానుండి! ఆరోగ్యమును ఎందులకు అభివృద్ధిచేసుకొన కూడదు?

ప్రతిదినము రాత్రిట్లు రెండు బైల్ బీన్సు సేవించు విధానమును మీరు ఆచరణయందుంచిన మీరు నాజూకుగాను, దృఢముగాను, అందముగానుండి సుఖముగా నుండవచ్చును. బైల్ బీన్సు వనస్పతి సంబంధమైనవి. ఇవి దేహదార్ఢ్యము కలిగించును. రక్తమును పరిశుద్ధపఱచి, మలిన పదార్థములను విసర్జించును. ఆరోగ్యమును అభివృద్ధిపఱచును. ముఖలావణ్యము చేకూర్చును. యౌవనము, సౌందర్యము, పటుత్వము కలిగి నాజూకుగాను, ఆకర్షణీయముగా నుండుటకుతోడ్పడును.

బైల్‌బీన్సు మీ ఆరోగ్యమును దేహదార్ఢ్యము కాపాడును.

మందుల పరకలందరు బైల్‌బీన్సు అమ్ముచున్నారు.

BILE BEANS

దేహమునకున్ను మెదడునకున్ను బలము నిచ్చునది

జండు వారి చంద్రప్రభ మాత్రలు

ఉష్ణకాలములో కలుగు అధికమైన వేడి, ప్రమేహం, ప్రదర వ్యాధులు, మూత్రవ్యాధులు, అన్నియు ఈమాత్రలు సేవించిన తోడనే గుణపడుట నిశ్చయము. ఎటువంటి మూత్రసంబంధమైన వ్యాధియు నయమగును. ధర 1-కి 1-5-0. తపాలు ఖర్చులు వేరు.

సూచన:—మా యొక్క సలహా యిచ్చు వైద్యులు:

డాక్టరు కె ఎణికేలాల్ దేశాయి, L. I. M.

ప్రతిదినము ఉదయము 8 ఘంటలు మొదలు 11 ఘంటల వరకును. సాయంత్రము 4 ఘంటలు మొదలు 7 ఘంటలవరకు రోగులకు ఉచితముగ సలహా యివ్వబడును.

ZANDU

మద్రాసు ఏజంటు:-ధ్రువారదీ & కంపెనీ, 118 పైనియప్పనాయక వీధి, పి. టి.

NEW INDIA ASSURANCE Co Ltd
(H.O.-BOMBAY)

FINANCIAL FIGURES

Subscribed Capital	Rs.	3,56,05,275
Paid-up ....,, ...	Rs.	71,21,055
Total Funds (as on 31-12-43)	Rs.	5,56,30,654
Total Ordinary Life Business in Force	Rs.	16,08,86,252
Total Claims Paid Exceed ..	Rs.	10,00,00,000

Transacts LIFE FIRE MARINE ACCIDENT
MADRAS BRANCH-4/5 FIRST LINE BEACH

రీటా
తలవెంట్రుకలను పెంచును

రీటా కుదుళ్లకు బలమునిచ్చి, విగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్.

తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేసకువేలువాడి గుణమునుపొందియున్నాడు. మీరు కూడా నేటినుండియే రీటా వాడుడు.

రీటా ప్రతిబాటిలుధరకును వెల సీసా 15 లజాలు.

రీటా
హెయిర్ టానిక్

VETO COMPANY, 151 BROADWAY MADRAS



ఈ బ్యాటరీతో మీ కారు దివ్యంగా పనిచేయును..

Exide

స్టార్టు చేయుటకు & లైటుకు

లోకల్ డీలర్సు:—
ది జనరల్ మోటార్సు కంపెనీ (ఇండియా) లిమిటెడ్.
బొమ్మాయి హౌస్, మౌంట్‌రోడ్, మద్రాసు.
మదురై, బెంగుళూరు, కోయంబత్తూరు, హైదరాబాదు.

మిలిటరీ సర్వీసులవల్ల సిలియను సప్లయిలకు అవకాశకలేదందుకు విచారించుచున్నాము.

లెప్పర్ క్యూర్
(శిశ్నవ్యాధి)

సవామేహము, కుష్టు, బొల్లి వ్యాధులకు గ్యారంటీ చికిత్స.

లక్ష్మి అండ్ కో., (రిజిస్టర్డు)
H. O. వాత్తేరు, ఆర్. యస్.

బ్రాంచీలు: గాంధీనగరం. బెజవాడ.
తపాలాపెట్టె 137, మదరాసు.

మందు వాడు అనుపూర్వం. మందు విన్నపిక్కుట.